# Telephonic conversation between Prime Minister and President of Sri Lanka and Prime Minister of Sri Lanka

September 17, 2020

# ప్రధాన మంత్రి మరియు శ్రీ లంక అధ్యక్షుడు అలాగే శ్రీ లంక ప్రధాన మంత్రి మధ్య టెలిఫోన్ సంభాషణ

సెప్టెంబర్ 17, 2020

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం కోసం శ్రీ లంక అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ గోటబయ రాజపక్స మరియు శ్రీ లంక ప్రధాన మంత్రి గౌరవనీయ శ్రీ మహింద రాజపక్స నేటి ఉదయం ఆయనకు ఫోన్ చేశారు.

తమ పొరుగు దేశాల మధ్య బంధాన్ని మరింత పటిష్టం చేసుకోవాలన్న బలమైన ఆకాంక్ష అలాగే నిబద్ధతను ఇరు శ్రీ లంక నేతలు వ్యక్తం చేశారు. కోవిడ్ మహమ్మారిపై సయుక్త పోరు సహా ద్వైపాక్షిక సహకారం కొనసాగుతుండటాన్ని వారు ఈ సందర్భంగా కొనియాడారు.

ఇరు నేతల హృదయపూర్వక శుభాకాంక్షలకు గాను ప్రధాన మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే భారత్ అనుసరిస్తున్న 'పొరుగుకు తొలి ప్రాధాన్యం' పాలసీకి అనుగుణంగా ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవడం కోసం వారితో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 17, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.